

వైభవంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం

: హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు: విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు

4 లో

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

- నలుగురికి తీవ్ర గాయాలు
- ముగ్గురు పరిస్థితి విషమం

బ్రహ్మంగారి హుండీ ఆదాయం రూ.46 లక్షలు



# పుల్లగూర గండిలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

## విహార యాత్రకు వెళ్లిన ఓ విద్యార్థి మృతి



- వంతెన నిర్మాణం కోసం గుంతలు తీయడంతోనే విద్యార్థి మృతి
- పనులు చేయకుంటే వెంటనే గుంతలు పూడ్చాలంటున్న ప్రజలు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న విహార యాత్రికులు

రాయచోటి, జూన్ 13, ప్రభాతవార్త:

రాయచోటి డివిజన్ పరిధిలోని వీరబల్లి మండలం పుల్లగూర గండిలో ఆదివారం విహారయాత్రకు వెళ్లిన రాయచోటి ముస్లింలు నది వద్ద భోజన అనంతరం ఓ విద్యార్థి ప్లేట్ కోసం వెళ్లి కాంట్రాక్టర్ తీసిన గుంతలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగిన విషయం మనందరికి తెలిసిందే. కానీ గుంతలో పడి విద్యార్థి మృతి ఆ ప్రాంతంలోని మీడియా సిబ్బంది ఏవలం నీటి గుంతలో పడ్డారని రాశారని ఆ గుంతలు కాంట్రాక్టర్ వంతెన పనుల కోసం తీసి నీరు నిల్వ ఉండడంతో ఎలాంటి భద్రత గుంతలు వద్ద ఏర్పాటు చేయకుండా అలాగే పెట్టడం వలన ఆ విద్యార్థి విద్యార్థి మృతి చెందడం జరిగిందని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గడుంతలో నిండా నీరు ఉండడంతో నీటిని మోటార్ల ద్వారా తొలగించాలని లేనట్లయితే రహదారి పక్కనే పెద్ద గుంతలు ఉండడంతో వచ్చిపోయే పల్లె వాసులతో పాటు విహారయాత్రకు వచ్చే వారు కూడా మృతి చెందడం జరిగే సంఘటనలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి అద్నాన్(14) మృతి చెందడంతో కుటుంబంలో విషాధ చాయలు అలుముకున్నాయి. ఇప్పటికైనా మాండవ్య నదిలోని పుల్లగూర గండి వద్ద నదిలో నిర్మించే వంతెనకు సంబంధించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని గుంతలు పూడ్చి వేయాలని పలువురు కోరుతున్నారు. అలాగే మృతికి సంబంధించిన వారిపై వవెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఇదివరకే పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందని చుట్టుపక్కల ప్రాంత ప్రజలు పేర్కొన్నారు.



## ప్రజాదర్బార్‌లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల టౌన్, జూన్ 13, ప్రభాతవార్త ః కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి గురువారం పులివెందులలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఎన్నికల ఫలితాల అనంతరం గురువారం పులివెందులకు చేరుకున్న ఎంపీ అవినాష్‌రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి అభినందనలు తెలిపారు. ప్రజలు వారి సమస్యలను ఆయనకు వివరించి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలని తెలిపారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా నూతన ప్రభుత్వ పాలన కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాలలో చెత్తవేస్తే కఠిన చర్యలు

# ఉపాధ్యాయుడు దారుణ హత్య

## కన్నకూతురే హత్యకు పాల్పడినట్లు పోలీసుల నిర్ధారణ

మదనపల్లెక్రైం, జూన్ 13 ప్రభాతవార్త :

మదనపల్లెలో ఓ ఉపాధ్యాయుడు దారుణహత్యకు గురైన సంఘటన గురువారం జరిగింది. ఉపాధ్యాయుడిని అతని కుమార్తె హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం ఎగువకురవంకకు చెందిన దొరస్వామి (62) దిగువకురవంక ఎంపియూపి స్కూల్‌లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఇతని భార్య లత ఏడాదన్నర క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుంచి కుమార్తె హరిత, ఇతను కలిసి ఒకే ఇంట్లో వున్నారు. ఈనెల చివరిలో పదవివిరమణ చేయాల్సిన దొరస్వామి బుధవారం రాత్రి హత్యకు గురైయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు. మృతదేహంను శవపరీక్షల నిమిత్తం ఆస్పత్రి మార్చురీకి తరలించారు. అనంతరం డిఎస్పీ ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన ఒకటవ పట్టణ సిఐ వలిబషు, రెండవ పట్టణ సిఐ యువరాజు, తాలుకా సిఐ శేఖర్, రూరల్ సిఐ సద్గరుడులు దొరస్వామిని అతని కుమార్తె హరితనే హత్య చేసినట్లు నిర్ధారించారు. అయితే హత్యకు గల కారణాలను వివిధ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వల్లిబషు తెలిపారు.



హత్యకు పాల్పడిన కుమార్తె హరిత



హత్యకు గురైన దొరస్వామి (ఫైల్‌ఫోటో)

## వరదకు శుభాకాంక్షలు తెలిపిన గౌతమి విద్యాసంస్థల అధినేత నాగూర్



ప్రొద్దుటూరు, జూన్ 13, ప్రభాతవార్త: గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దుటూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా అఖండ మెజారిటీ సాధించిన నంద్యాలవరదరాజుల రెడ్డిని గౌతమి విద్యా సంస్థల అధినేత నాగూర్ గురువారం నేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వరద పాలనలో ప్రొద్దుటూరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం సూచిక బోర్డు ఏమైనట్లు

- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు
- పొలం పెట్టుకుంటున్న ఆక్రమణదారులు



2లో

జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చాలి



4లో

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

: ప్రమాదమా లేక ఆత్మహత్య : ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసుల అనుమానం



బద్వేలు, జూన్ 13 (ప్రభాతవార్త): పట్టణంలోని సిద్దవటం రోడ్డులోని ఓ ఇంట్లో గురువారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.దీనిని గమనించిన స్థానికులు ఫైర్ మరియు పోలీసు సిబ్బంది వారికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బందిసకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు. కాగా సదరు ఇంట్లో ఓ వ్యక్తి మంటలో కాలి మృతి చెందినట్లుగుర్తించి పోలీసు వారికి సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి చేరుకున్న అర్బన్ సీఐ యుంగధర్ సంఘటన వివరాలపైఆరాతీయగా మృతుడు సాయి కుమార్‌రెడ్డి (27) గా గుర్తించారు. ఇతని స్వస్థలం కలసపాడు కాగా ఇతను గోపవరం మండలంలో108 వాహన డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ బద్వేలులో ఉన్న అతని సోదరి సరస్వతి ఇంట్లో నివాసం ఉంటున్నాడు.ప్రతిరోజూ లాగానే బుధవారం రాత్రి విధులకు వెళ్లారు. కలసపాడుకు చెందిన అమ్మాయితో ప్రేమలో పడ్డట్లు సమాచారం.ప్రేమ వ్యవహారం ఇంటి వరకు వెళ్లడమే కాకుండా పెద్దలకు తెలిసినట్లు సమాచారం. ఈ మేరకు పెద్దలు మందలించగాఅమ్మాయి కూడా దూరంగా ఉన్నట్లు తెలిసింది. దీంతో మనస్తాపానికి గురైన సాయికుమార్‌రెడ్డి అమ్మాయితో గొడవ పడినట్లుతెలిసింది. గురువారం ఉదయం సాయికుమార్‌రెడ్డి విధులు నిర్వహించుకుని నేరుగా అట్లూరులో పనిచేస్తున్న అమ్మాయివద్దకు వెళ్లి కొద్దిగా పెట్రోలు , తనపై కూడా పెట్రోలు పోసుకున్నట్లు పలువురు తెలిపారు. దీంతో అక్కడినుంచి నేరుగాబద్వేలులోని తన స్వగృహానికి చేరుకుని తలుపులు వేసుకుని నిప్పంటించుకున్నట్లు తెలుస్తోంది. భారీగా మంటలు ఎగసిపడడంతో ఇంట్లోఉన్న బట్టలన్ని కాలిపోయి పొగలు వ్యాపించడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులుకూడా మొదట ప్రమాదంగా భావించినప్పటికీ విచారణ చేయగా ప్రేమ వ్యవహారమే కారణమని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అట్లూరులో జరిగిన సంఘటనపై పోలీసులకు సాయికుమార్‌రెడ్డి ప్రేమించిన అమ్మాయి ఫిర్యాదు చేసినట్లు సమాచారం సీఐ యుగంధర్ సంఘటనాస్థలానికివెళ్లి పరిశీలించి చుట్టుపక్కలవారి వివారలు సేకరించి అట్లూరులో జరిగిన సంఘటనపై కూడా వివరాలు తెలుసుకున్నారు..ఈరెండు సంఘటనల ఆధారంగా







జమ్మూ కాశ్మీర్‌లో యాత్రకు వెళ్లిన భక్తులపై ఉగ్రవాదుల దాడి అమానుషం



## బైపాస్‌రోడ్డులో ప్రభుత్వ భూమి కబ్జా

అడ్డుకొన్న రెవెన్యూ అధికారులు

2లో

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన కందుల మురళీ..



కడప కార్పొరేషన్, జూన్ 13, ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మవరం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే వై.సత్యకుమార్ యాదవ్‌ను బీజేపీ నాయకుడు కందుల మురళీమోహన్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందుల మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం శుభ పరిణామమన్నారు. ఇక రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ 10 స్థానాలకు గాను 8 స్థానాల్లో విజయం సాధించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే మూడు పార్లమెంటు స్థానాల్లో బీజేపీ సాధించడం జరిగిందన్నారు.

## వర్ల రామయ్యను కలిసిన ఆరీఫుల్లా..



కడప కార్పొరేషన్, జూన్ 13, ప్రభాతవార్త: తెదేపా ఘన విజయం సాధించిన సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యను కడప మాజీ డిప్యూటీ మేయర్ బి.ఆరీఫుల్లా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆరీఫుల్లా మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కుమారరాజా విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లాతో పాటు జిల్లా కార్యాలయ కార్యదర్శి షేక్ ముక్తియార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గన్నేపాటి మల్లేష్ ఉన్నారు.

## మాట నిలబెట్టుకున్న టీడీపీ నేత పబ్బతి నరసింహులు



కమలాపురం, జూన్ 13, ప్రభాతవార్త: కమలాపురం తెదేపా కార్యాలయంలో బాలాజీ మొబైల్ అధినేత పబ్బతి నరసింహులు చెప్పిన మాట నిలబెట్టుకున్నారు. కమలాపురం నగర పంచాయతీ పరిధిలో 18 బూతులు ఏ ఒక్క బూతులు ఎవరికి ఎక్కువ టీడీపీకి మెజార్టీ వచ్చిన ఆ బూతు వారికి రూ.లక్ష బహుమతిగా ఇస్తానని ఆ రోజు మాట ఇచ్చిన పబ్బతి నరసింహులు దానికి అనుగుణంగా 12వ బూతులో 355 ఎక్కువ మెజార్టీ వచ్చినందున 12వ బూతు ఇన్‌ఛార్జి దాది రామయ్యకు తెదేపా ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి చేతుల మీదుగా పబ్బతి నరసింహులు బహుమతిని దాది రామయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటు మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా, మల్లికార్జున కామిశెట్టి రమణారెడ్డి, కరీం, నబీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రజా విజయం ఎన్టీఆర్‌కు అంకితం



కడప వైద్యవిభాగం, జూన్ 13, ప్రభాతవార్త: ఏపీ ప్రజలు టీడీపీకి చారిత్రాత్మక విజయం ఇచ్చి ముఖ్యమంత్రిగా 4వ సారి ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడుకు కడప నగర టీడీపీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు. నగరంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు పలికారు. ఈ సందర్భంగా కొండా సుబ్బయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధన దిశగా నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని అదే విధంగా కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి ఆధ్వర్యంలో నగరం అన్ని విధాలా ముందుకెళ్తుందని ఉమ్మడి జిలల్లాలోని రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చినందుకు చంద్రబాబునాయుడుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా మహిళా సాధికార ప్రతినిధి కఠారి స్వర్ణలత, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మేకల దేవా, మేరీ నగర్ శరత్, సంపత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై బాబు తొలి సంతకం
### - నిరుద్యోగులకు వెలుగుల చిహ్నం
### - టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్



కడప వైద్యవిభాగం, జూన్ 13, ప్రభాతవార్త: మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కడప నగరం సంధ్యా సర్కిల్ వద్ద చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్, ఏపీ నిరఉద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డీఎం ఓబులేసు యాదవ్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర్‌నాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ ద్వారా 16347 టీచరు పోస్టులు భర్తీ చేసేందుకు సంతకం చేయడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, టీడీపీ నాయకులు, జఫన్యా విద్యా సంస్థల అధినేత పండిట్ డేవిడ్, జిల్లా కార్యదర్శి పోలిరెడ్డి, అఫ్జల్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు లోకేష్, ఫరీద్, మహేష్, నవీన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం సూచిక బోర్డు ఏమైనట్లు
### - చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు
### - పొలం పెట్టుకుంటున్న ఆక్రమణదారులు



రాయచోటి, జూన్ 13, ప్రభాతవార్త: రాయచోటి పరిసర ప్రాంతాల్లోని పలు మండలాల్లో రెవెన్యూ అధికారులు సూచిక బోర్డులు పెట్టినా కానరాకపోవడం అంతే కాకుండా సూచిక బోర్డులు ఉన్న స్థానంలో బోర్డులు తీసి పడేసి పంట పొలాలు సాగు చేసుకుంటున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. లక్షలు విలువ చేసే భూములను రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వదిలేయడంతో సూచిక బోర్డులను కూడా లెక్క చేయకుండా వాటిని తొలగించేసి ఏకంగా పంటలు పెట్టుకున్నట్లు పలు మండలాల్లోని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా వీరబల్లి మండలంలోని వంగిమళ్ల గ్రామం, కల్లేవాండ్లపల్లి సమీపాన ప్రభుత్వ భూమికి సూచిక బోర్డులు రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత భూ ఆక్రమణదారులు పంట పొలాలు పెట్టినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆ గ్రామస్థులు వాపోతున్నారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు గ్రామంలోని రైతులు ఫోన్ ద్వారా తెలిపితే పొలం వద్దకు వచ్చి తూతూ మంత్రంగా చూసి వెళ్తున్నారే తప్ప వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ స్థలం సూచిక బోర్డు కింద పడేసి పంట పెడుతున్నారని తెలిపినప్పటికీ ఎన్నిసార్లు వెళ్లి చూడాలి అంటూ సమాధానం చెబుతున్నారే తప్ప వారిపై చర్యలు తీసుకోకపోవడంతో వారు పంటలు పెట్టుకుంటున్నారని వాపోతున్నారు. రెవెన్యూ అధికారులు చేతి మడుగులు తీసుకుంటూ ఇలాంటి ఆక్రమణదారులను ప్రోత్సహించడంతో మిగతా వారు కూడా ఆసరాగా తీసుకుంటూ భూ ఆక్రమాలకు పాల్పడడం షరా మామూలే అయిందంటున్నారు. అధికారులు నాడు పెట్టిన సూచిక బోర్డులు నేడు ఏమయ్యాయని ఆ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల వద్దకు వెళ్లి సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



రామాపురం, జూన్ 13, ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో రాయచోటి వాస్తవ్యులైన నాగరాజు కుమార్తె మనస్వి ద్వితీయ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం బండపల్లిలో గల ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేసినట్లు ట్రెజరర్ లయన్ హరీష్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత నాగరాజు మాట్లాడుతూ తన కుమార్తె జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏదైనా అవసరం ఉంటే క్లబ్ వారు తనను సంప్రదించాలని తన వరకు చేయగలిగిన సహాయం క్లబ్‌కి అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బజాజ్ కలెక్షన్ చౌవాకుల మదన్‌మోహన్, వరలక్ష్మి, నాగేష్, వెంకటరమణ, నారాయణమ్మ, మౌనిక, సుప్రియ, ఆశ్రమ మేనేజర్ వెంకట సుబ్బయ్య, దేవా మరియు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలకు బెయిల్ ఇవ్వాల్సిందే (పంజాబ్, హర్యాణ హైకోర్టుల తీర్పు)

బద్వేలు లీగల్, జూన్ 13 ప్రభాతవార్త : చట్ట వ్యతిరేక నేరానికి పాల్పడి జైలులో వున్న గర్భిణులు, పాలిచ్చే బాలింతలకు ప్రసవం నుంచి ఏడాది వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వవచ్చని పంజాబ్, హర్యాణ హైకోర్టు అభిప్రాయపడింది. ఎన్‌డిపిఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సస్ యాక్టు 1985) యాక్టు కింద జైలుకెళ్ళిన ఓ గర్భిణీ ఖైదీకి కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ ఇలా వ్యాఖ్యానించింది. గర్భిణులు, పాలిచ్చే తల్లులకు కావాల్సింది బెయిల్.. జైలు కాదు, తల్లి చేసిన నేరం వల్ల పిల్లలను బాధపెట్టకూడదు, జైలులో పుట్టడం వల్ల ఆ పిల్లలపై ప్రతికూల ప్రభావం వుంటుంది కాబట్టి జైలులో వున్న గర్భిణులు, పాలిచ్చే బాలింతలకు ప్రసవం నుంచి ఏడాది వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వవచ్చని తీర్పులో పేర్కొంది. ఎన్‌డిపిఎస్ చట్టం 1985 లో 6 అద్యాయాలు, 83 విభాగాలుగా వుండి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఈ చట్టం క్రింద మార్చబడి 1986వ సంవత్సరం నవంబరు నెల 14వ తేదీన ఈ చట్టం అమలులోకి వచ్చినది. 1988, 2001, 2014 మరియు 2021 సంవత్సరములలో నాలుగు సార్లుగా ఈ చట్టం సవరింపబడినది. ఈ చట్టం నార్కోటిక్ డ్రగ్స్ పై సింగిల్ కన్వెన్షన్ సైకోట్రోపిక్ పదార్థాలపై కన్వెన్షన్ మరియు నార్కోటిక్ డ్రగ్స్ మరియు నార్కోటిక్స్‌లో అక్రమ రవాణాకు వ్యతిరేకంగా యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ క్రింద భారత దేశం యొక్క ఒప్పంద బాధ్యతలను నెరవేర్చడానికి ఈ చట్టం రూపొందించబడింది. ఈ చట్టం భారతదేశం మొత్తానికి విస్తరించడమే కాకుండా భారతదేశం వెలుపల వున్న భారతీయ పౌరులందరికీ మరియు భారత దేశంలో నమోదైన నౌకలు మరియు విమానయాన వ్యక్తులందరికీ కూడా వర్తిస్తుంది.

## ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి
### టిడిపి సీనియర్ నాయకులు కలర్ సుధాకర్‌రెడ్డి

మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త :



ఉమ్మడి కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని నీరుగట్టువారిపల్లెకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు, వ్యాపారవేత్త చిటికి సుధాకర్‌రెడ్డి(కలర్‌సుధాకర్)రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా రాక్షసపాలనతో ప్రజలు విసుగుచెంది ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వంతో ప్రజాసంక్షేమ పథకాలు వెల్లువులా వస్తాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగానే మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తారన్నారు. మదనపల్లె జిల్లా కేంద్రం అయితే నియోజకవర్గం ఆదర్శవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి తాను పార్టీ అభ్యున్నతికి కృషి చేశానన్నారు.

## కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు....

రాయచోటి, జూన్ 13:

కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ, గర్ల్స్ ఐటిఐ కళాశాల ప్రక్కన, తిరుపతి రోడ్డు, కడప వారి ఆధ్వర్యంలో టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, ఏమ్బ్రాయిడరి మరియు ఫాబ్రిక్ పెయింటింగ్ లపై గ్రామీణ మహిళలకు (అన్నమయ్య మరియు కడప జిల్లాల) జూలై 01 నుంచి 30 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు కల గ్రామీణ నిరుద్యోగ మహిళలు పై శిక్షణా కార్యక్రమాలకు అర్హులు. గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును. దూరప్రాంతాల నుంచి వచ్చు వారికి ఉచిత వసతి మరియు భోజన సౌకర్యాలను కల్పించబడును. గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన నిరుద్యోగ మహిళలు ఈ ఉచిత శిక్షణ తరగతుల కొరకు తమ యొక్క ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డులతో కడప లో ఉన్న కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థకు వెళ్లి రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 9440905478, 9985606866, 9440933028 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

## వెలుగుస్కూల్‌లో బిసిజి వ్యాక్సిన్ కార్యక్రమం




మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి పరూఖ్‌కాన్ తన సిబ్బందితో కలసి వృద్దులకు, బుద్ధిమాంద్యులకు చికిత్సలు నిర్వహించారు. వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ తమ సంస్థలో ఏడియూఎల్‌టి బిసిజి వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ టీకాలను 60సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు కలిగిన వారు దయాబెటీస్‌వ్యాధి ఉన్నా, దూమపానం అలవాటు ఉన్నవారు, టిబి రోగులు ఈ వ్యాక్సిన్‌ను తప్పకుండా వేయించుకోవాలన్నారు. వ్యాక్సిన్ వేయించుకొన్న తరువాత జ్వరం వచ్చినట్లైతే ప్యారాసిటిమోల్ వేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పిహెచ్ఎన్ఎస్ రమణ, నవీన్, డేటా ఆపరేటర్ జ్యోతి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బైపాస్‌రోడ్డులో ప్రభుత్వ భూమి కబ్జా
### అడ్డుకొన్న రెవెన్యూ అధికారులు

మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని బైపాస్‌రోడ్డులో రూ.10కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. భూకబ్జా విషయం తెలుసుకొన్న రెవెన్యూ అధికారులు అడ్డుకొన్నారు. అన్నమయ్య సర్కిల్ నుంచి వెంగమాంబ సర్కిల్‌కు వెళ్ళే బైపాస్‌రోడ్డులో సర్వేనెంబర్ 552/5లో 30కుంటల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలం మాజీ సైనికుడు ఆకుల సిద్దప్ప పేరుతో పట్టా ఉంది. ఈ భూమిలో అతను వ్యవసాయం సాగు చేసుకుంటూ ఉండేవాడు. ఆయన కుమారుడు ఆకుల రామాంజుల పేరిట రిజిష్టర్ వీలునామా చేశారు. డాక్కుమెంటు నెంటర్ 176ఆఫ్2002లో డికేటి పట్టా పొందాడు. సిద్దప్ప మరణం అనంతరం ఈ భూమి రామాంజులు ఆధీనంలో ఉంది. ఈ భూమి యజమాని మరణం అనంతరం కుమార్తె శ్రీప్రియ ఆదీనంలో ఉండేది. ఈమె విదేశాలకు వెళ్ళడంతో పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ భూమిని కబ్జా చేసేందుకు యత్నించారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఒక్కసారిగా ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు యత్నించారు. బైపాస్‌రోడ్డుకు ఆనుకొని ఉండడంతో ఈ స్థలానికి అధిక ధరలు వచ్చాయి. నకిలీ పాసుపుస్తకాల పేరుతో భూమిని కబ్జా చేసేందుకు యత్నించారు. విలువైన ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కాపాడాలంటూ స్థానికులు కోరుతున్నారు.

## మంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసిన మైఫోర్స్ మహేష్



మదనపల్లెక్రైం, జూన్ 13 ప్రభాతవార్త :

రాష్ట్ర మంత్రి, ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్‌ను మదనపల్లె నియోజకవర్గ జనసేన నాయకులు మైఫోర్స్ మహేష్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో కలసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఉమ్మడి ప్రభుత్వం వల్ల రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు మంజూరు అవుతాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కూడా సహకరించాలని కోరినట్లు తెలిపారు. మదనపల్లె రైల్వేలైను ఏర్పాటు, మదనపల్లెనుజిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీ కొని మహిళ మృతి



మదనపల్లెక్రైం, జూన్ 13 ప్రభాతవార్త :

ట్రాక్టర్ ఢీ కొని మహిళ మృతిచెందిన సంఘటన బుధవారం రాత్రి గుర్రంకొండ మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని చెర్లోపల్లెకు చెందిన దంపతులు రామ్మోహన్, సునీత(35) పెద్దమండ్యం మండలం తురకపల్లెలో నర్సరీ నిర్వహిస్తున్నారు. నర్సరీ పనులు ముగించుకొని సాయంత్రం ఆటోలో గుర్రంకొండకు వెలుతుండగా సంగసముద్రం గ్రామం, మావిళ్ళవారిపల్లె సమీపంలో ఆటో మట్టిదిబ్బపై వెళ్ళడంతో వెనక కూర్చోని ఉన్న సునీత కిందపడింది. ఆటో వెనకాలనే వస్తున్న ట్రాక్టర్ సునీతపైకి దూసుకుపోవడంతో తీవ్రంగా గాయపడి అపస్మాకర స్థితికి చేరుకుంది. స్తానికులు 108లోమదనపల్లెజిల్మాలఆసుపత్రికి తరలించారు. చికిత్సలు చేసిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతనో ఆమెను బెంగుళూరుకు తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందింది. గుర్రంకొండ పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమలేశా మా జట్టుపై కనికరించయ్యా:

రైల్వేకోడూరు, జూన్ 13, ప్రభాతవార్త:



రూపానందరెడ్డి, ఆరవ శ్రీధర్ లు. తిరుమలేశా మా జట్టుపై కనికరాన్ని చూపించవయ్యా అంటూ రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ లు తిరుమలలో కలియుగ ప్రత్యేక్ష దైవం అయిన వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మోకరిల్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనతి కాలంలోనే ఎమ్మెల్యే టికెట్ ఆశించి వెంటనే అనూహ్య రీతిలో గెలుపును చూపించారని వారు తిరుమలలో వెంకటేశ్వర స్వామికి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడలో జరిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం బుధవారం సాయంత్రం తిరుమలలో వెంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నియోజకవర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి చెందే విధంగా స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు.

## మిగిలిన 7,8,9 తరగతులకు 15న రాత పరీక్ష

లక్కిరెడ్డిపల్లె, జూన్ 13, ప్రభాతవార్త:

ఈ నెల 15న శనివారం ఏపీ మోడల్ స్కూల్లో మిగిలిన సీట్లు 7,8,9 తరగతులకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రాత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఏపీ మోడల్ స్కూల్లో మిగిలిన సీట్లు కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు శనివారం 9 గంటల లోపు పాఠశాలలో ఉండాలని రాత పరీక్ష అనంతరం మెరిట్ ప్రకారం విద్యార్థులు ఎంపిక జరుగుతుందన్నారు అలాగే 6 వ తరగతిలో పరీక్ష రాసి ఎంపికైన విద్యార్థులను ఒరిజినల్ టిసి, స్టడీ ఆధార్ కార్డుతో పాఠశాలలో చేరాలని ఆయన కోరారు. 20వ తేదీ లోపు పాఠశాలలో సర్టిఫికెట్లు అందజేయాలన్నారు విద్యార్థులు తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి తొందర్లో ఆరో తరగతిలో చేరాలని ఆయన కోరారు.

## మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేయడం హర్షణీయం
### - రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ రామాంజులునాయుడు

గాలివీడు, జూన్ 13(ప్రభాతవార్త):

మెగా డీఎస్సీ పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటి సంతకం చేయడం హర్షణీయమని రాజంపేట తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ రాశినేని రామాంఉలు పేర్కొన్నారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నో పోరాటాలు చేసినా కనీసం చలనం లేకపోవడంతో జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క డీఎస్సీ పోస్టును కూడా భర్తీ చేయలేకపోయారన్నారు. ఈ తరుణంలో అభ్యర్థులు అందరికీ అండగా ఉంటానని చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు మాటా ఇచ్చిన మేరకు మాట నిలబెట్టుకుంటూ గురువారం 16,347 డీఎస్సీ పోస్టులు భర్తీకి మొదటి సంతకం చేయడం చాలా సంతోషదాయకమన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం, పెన్షన్ల పెంపుపై మూడో సంతకం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం, స్కిల్ సెన్సెస్(గణన)పై ఐదో సంతకం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలుగు యువత తరపున ధన్యవాదాలు తెలియజేశారు.



## 21న అరుణాచలంకు రెండు ప్రత్యేక బస్సులు

పీలేరు, జూన్ 13 ప్రభాతవార్తః 21వ తేదీన పౌర్ణమి సందర్భంగా పీలేరు నుంచి అరుణాచలంకు రెండు ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు డీఎం బండ్లకుమార్, అసిస్టెంట్ మేనేజరు సుబ్బమ్మలు తెలిపారు. ఈసందర్భంగా డీఎం మాట్లాడుతూ అరుణాచల భక్తుల సౌకర్యార్థం అరుణాచంకు ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు బస్సులను నడుపుచున్నట్లు తెలిపారు. ఎక్స్‌ప్రెస్ బస్సుకు రాను -పోను రూ.700లు , పల్లెవెలుగు బస్సుకు రూ.650లు టిక్కెట్టు ధర నిర్ణయించారు. అలాగే అరుణాచలం గిరిప్రదక్షణ కొరకు ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2గంటలకు బయలుదేరుతుంది. పల్లె వెలుగు బస్సు ఉదయ 5గంటలకు బయలుదేరుతుంది. దేవుని దర్శనం, అనంతరం గిరిప్రదక్షణ చేసుకుని రాత్రి 10గంటలకు తిరిగి బస్సు వద్దకు చేరవలెనని డీఎం తెలిపారు. రాను-పోను టిక్కెట్లు కావలసిన వారు సర్వీస్‌నెంబరు 96879 నందు ఏపీయస్ఆర్టీసీ ఆన్‌లైన్ లో బుక్‌చేసుకోవలెనన్నారు. సంప్రదించాల్సిన ఫోన్‌నెంబర్లు 9959225679, 9014200628, 7893152748లపే సంప్రదించగలరన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం క్షేమం, సురక్షితమని భక్తులు ఆర్టీసీని ఆదరించగలరని డిపో మేనేజరు కోరారు.

## ఎప్‌పీఓ ద్వారా విత్తనాల పంపిణీ



పీలేరు, జూన్ 13 ప్రభాతవార్తః ఏపీ మాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న పీలేరు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 2019వ సంవత్సరంలో ప్రారంభమైన రైతు ఉత్పత్తిదారుల సంఘంలో దాదాపు 800 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. సంఘం ద్వారా రైతులకు అతి తక్కువ ధరలు నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు ఎరువులనుఅందించడంతోపాటు ఈసంవత్సరం రైతులకు పెరటితోట పెంపకానికి సంబంధించి పది రకాల విత్తనాలు 500 మంది రైతులకు వేరుసెనగ వేస్తున్న రైతులకు అంతర్ పంటగా ఐదు రకాల విత్తనాలు 50 మంది రైతులకు , పచ్చ రొట్టె ఎరువు కింద 27 రకాల విత్తనాలు కలిపి ఆరు కేజీల చొప్పున 200 మంది రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ మాస్ డైరెక్టర్ వినాయకరెడ్డి, ప్రాజెక్టు మేనేజరు డాక్టర్ భార్గవి, సీఈఓ ప్రత్యూష, ప్రకతి వ్యవసాయ నిపుణులు బోదేషావలి , రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టూడెంట్ కిట్‌ల అందజేత



పీలేరు, జూన్ 13 ప్రభాతవార్తః మండలంలోని అన్ని ఉన్నత, ప్రాథమికోన్నత , ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వం నుంచి సరఫరా చేయబడుతున్న స్టూడెంట్ కిట్లులో భాగంగా పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలను మండల కేంద్రం నుంచి పాఠశాలలకుసఫరాచేయబడ్డాయి.మండల విద్యాశాఖాధికారులు పి.రెడ్డిబాషా, డి. సుబ్రమణ్యంరెడ్డిలు మండల కేంద్రం నుంచి రవాణా చేసే వాహనాన్ని ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, నోటుబుక్‌లను అందజేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వికసించిన విద్యాకుసుమం

పీలేరు, జూన్ 13 ప్రభాతవార్తః స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ తతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎస్ఏవి.రిషిత కేరళ కేంద్రీయ విశ్వవిద్యాలయం కాసర్ఘడ్‌లో ఎమ్మెస్సీ రసాయన శాస్త్రంలోసీటు పొందారు. దేశ వ్యాప్తంగా జరిగిన ప్రవేశపరీక్షల్లో రిషిత 15వ ర్యాంకు సాధించి ఈఅరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. రిషిత తల్లి డాక్టర్ బి.కవిత ఇదే కళాశాలలో కంప్యూటర్ అప్లికేషన్స్ అద్యాపకురాలుగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ కళాశాలలోని మౌళిక వసతులు, అర్హత కలిగిన అధ్యాపకులు వంటి అంశాలను దష్టిలో ఉంచుకుని ఆమె తన కుమార్తెను ఇదే కళాశాలలో చదివించారు. అధ్యాపకుల ప్రోత్సాహంతో తాను ఈవిజయాన్ని సాధించినట్లు రిషిత పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థిని రిషితను వారి తల్లి కవితను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## నేడే డయల్ యువర్ డీఎం

పీలేరు, జూన్ 13 ప్రభాతవార్తః స్థానిక ఆర్టీసీ డిపోలో డయల్‌యువర్ డీఎం కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12గంటల వరకు నిర్వహిస్తామని గురువారం డిపోమేనేజరు బండ్లకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈసంద్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో ప్రయాణికులు తమ సమస్యలను, సూచనలు, సలహాలను తెలియజేయాలని కోరారు. ఈఅవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంప్రదించాల్సిన నెంబరు 9959225679కు ఫోన్‌చేయాలని కోరారు.

## మైనార్టీల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### - రాష్ట్ర మైనార్టి సెల్ అధికార ప్రతినిధి మహబూబ్‌బాషా



పులివెందుల రూరల్, జూన్ 13, ప్రభాతవార్త ః రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర మైనార్టి సెల్ అధికార ప్రతినిధి మహబూబ్‌బాషా పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని మైనార్టి యువకులు గురువారం మహబూబ్ బాషాను కలిసి రాష్ట్రంలో టీడపీ అధికారం చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టిలకు ఎన్డీఏ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేసి మైనార్టిలను ముందుకు నడిపే విధంగా కృషి చేయాలని యువకులు మహబూబ్‌బాషాను కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ సమద్, ఖాదర్, ఆటోబాషా, షరీఫ్, జిలాన్, నాగ, చాంద్, నజీర్, గౌస్, యువకులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో చెత్తవేస్తే కఠిన చర్యలు



పులివెందుల, జూన్ 13, ప్రభాతవార్త ః ప్రజలు బహిరంగ ప్రదేశాలలో చెత్తవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి తెలిపారు. పులివెందులలోని ఎర్రగుడిపల్లెలో గురువారం ఆయన పర్యటించారు. భూగర్భడ్రైనేజి, మంచినీటి సరఫరా గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం గురించిప్రజలకు వివరించారు. తడి, పొడి చెత్తలను వేరు చేసి ఇళ్ల వద్దకే వచ్చే వాహనాలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, మున్సిపల్ ఏఈ ఏక్‌నాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర నూతన మంత్రి పవన్‌కళ్యాన్‌కు శుభాకాంక్షలు

### జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకులు అతికారి కృష్ణ



సిద్ధవటం, జూన్ 13, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేష్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఎన్డీఏ కూటమి జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు కొణిదెల పవన్‌కళ్యాన్‌తో బుధవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం సమర్పించిన రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కష్టసుఖాల్లో ఉన్నప్పుడుఉమ్మడి కడప జిల్లాలోని వైయస్సార్ పార్టీ అధికారంలో జనసేన పార్టీ తరపున సభలు పెట్టుకోవడానికి జనసేన పార్టీ కార్యకర్తలు ముందఉకు వచ్చి స్థలం ఇస్తే వారిపైదౌర్జన్యం చేసి తప్పుడు కేసులు బనాయించారని మీరు పార్టీ కోసం మీ గ్రామంలో స్థలం కేటాయించి జనసేన పార్టీని ఆదరించాలని పార్టీకోసం కష్టపడే వారిని తప్పకుండాగుర్తిస్తామని హామి ఇచ్చారని తెలియజేశారు. అలాగే కూటమి గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకొని న్యాయం చేసే విధంగా రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయంలోకార్యకర్తల సమావేశం నిర్వహించి అందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడ్డారని తెలియజేసినట్లు ఆయన అన్నారు.

## విద్యా కిట్స్ స్టాక్‌ను తనిఖీ చేసిన డిఇఓ



చిన్నమండెం, జూన్ 13, ప్రభాత వార్త :

మండలంలోని బాలికల జడ్పి పాఠశాలలో గురువారం జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాశ్‌రెడ్డి విద్యాకిట్స్ స్టాక్‌ను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థి విద్యాకిట్‌ల పంపిణీలో భాగంగా మొదటిగా వచ్చిన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యాబోధన, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఎం. శివనాయక్, కె. ఆంజినేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. రమాదేవి, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక-పోషకాహార తోటల పెంపకం.

మైదుకూరు రూరల్,జూన్ 13,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు మండలంలోని ఆదిరెడ్డి పల్లె పంచాయతీలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం ఒనిపెంట శాస్త్రవేత్తలు రేకులకుంట్ల గ్రామం బి.మఠం మండలం ను సందర్శించారు.గ్రామంలోని షెడ్యూల్ కులాలకు చెందిన పలువురు రైతులు,రైతు మహిళల వారు ఎస్సీ-ఎస్పీ క్రింద పెరటి తోటల పెంపకానికి కావలసిన కూరగాయల కిటీలను అందించారు.అనంతరం కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ మరియు అధినేత డాక్టర్ ఎమ్.బాలకృష్ణ మాట్లాడుతూ పెరటి తోటలు పెంపకం ప్రాముఖ్యత గురించి వివరించారు.డాక్టర్ బి ఎస్ కాంతి,శ్రీ,శాస్త్రవేత్త,గృహ విజ్ఞానం కార్యక్రమం నిర్వహణకు నేతృత్వం వహించారు.రైతులకు పెరటి తోటల వల్ల లాభాలు-పెరటి తోటల పెంపకంలో మెలుకువలు అనే అంశంపై రైతులకు ఆమె శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం డాక్టర్ ఎన్.శ్రీ విద్యా రాణి పెరటి తోటల పెంపకంలో వచ్చే చీడపీడల గురించి.వాటి నివారణ గురించి వివరించారు.అలాగే కూరగాయల పంటలో విత్తన శుద్ధి విధానాలు అనే అంశంపై విక్షణ కార్యక్రమం లె కే.మనియ్య చైర్మన్,వ్యవసాయ సమాఖ్య,బద్వేల్,జోత్స్న,సర్పంచ్,ప్రభుదాస్ తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.గ్రామంలోని 95 మంది లబ్దిదారులను ఎంపిక చేసి వారందరికీ సీడ్ కిడ్స్ అందించడం జరిగింది.

## బ్రహ్మంగారి హుండి ఆదాయం రూ.46 లక్షలు

బ్రహ్మంగారిమఠం, జూన్ 13 ప్రభాతవార్త :

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భక్తులనుంచి హుండిల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.46,03,557లు ఆదాయం వచ్చినట్లు ఫిట్‌పర్సన్ శంకర్

బాలాజీ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయశాఖ కర్నూలు జేఈవో పాండు రంగారెడ్డి పాల్గొన్నారు. గురువారంఆలయ ప్రాంగణంలో భక్తులు, గ్రామస్తులతో కలిసి మూడు నెలలకు సంబంధించి ఆరు హుండీల లెక్కింపు ను నిర్వహించారు.ఈ హుండీల ద్వారా 76 గ్రాముల బంగారం, 640 గ్రాముల వెండి ఉన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికిపూర్వపు మఠాధిపతి పెద్ద కుమారుడు వెంకటాద్రి స్వామి, రెండవ భార్య కుమారుడు గోవింద స్వామి, మేనేజర్‌ఈశ్వరయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

పోరుమామిళ్ల, జూన్ 13 ప్రభాతవార్త : కడప జిల్లా కాశినాయన మండలం, అమగంపల్లి గ్రామంలో విద్యుత్‌షాక్‌కారణంగా బుర్రా రమణమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలు చింతాకు కోస్తుండగా చెట్టుపైనఉన్న విద్యుత్ తీగలు తగిలి కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అలాగే గత మూడురోజుల క్రితం ఓ గేదె కూడా విద్యుత షాక్‌తో మృతి చెందింది. ఈ విషయం విద్యుత్ అధికారులకు తెలిసినా నిర్లక్ష్యంవహించడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని విద్యుత్‌శాఖ వారి నిర్లక్ష్యాన్ని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఈ సంఘటనపై కాశినాయన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చర్చి ప్రారంభోత్సవం పాల్గొన్న వైసీపీ నాయకులు

పోరుమామిళ్ల, జూన్ 13 ప్రభాతవార్త : పోరుమామీళ్ల మండలం తోకలపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు అయినసెయింట్ ఆంటోని చర్చిని గురువారం వైఎస్సార్‌సీపీ అధనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు భక్తులకు స్వాంతన కూర్చే చర్చి ప్రారంభోత్సవానికి తనను ముఖ్యఅతిథిగా పిలవడం తనకెంతో ఆనందంగా ఉందని, దేవుని కృప ద్వారానే తాను ఈ కార్యక్రమానికి హాజరైనట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు ,చర్చి ఫాదర్లు పాల్గొన్నారు.

# నేటినుంచి పెన్షన్ దారులకు వరం

### :టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి




బద్వేలు, జూన్ 13 (ప్రభాతవార్త) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన రోజే పెన్షన్‌దారులకు వరంప్రకటించారని టీడీపీ పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి అన్నారు. గురువారం బాధ్యతలు చేపట్టిన రోజే ముఖ్యమైనఐదు పథకాలపై మొదటి సంతకం చేయడం జరిగిందన్నారు. వికలాంగులు, వితంతువులు, వృద్దులకు పెన్షన్ల విషయంలో వైసీపీ ఇచ్చినదానికంటే అధనంగా ఇస్తానని చెప్పిన మాట ప్రకారం మొదటిరోజే వారికి వరాలజల్లుకురిపించారని, ఇంటివద్దకే రూ.4 వేలు పెన్షన్ పంపిణీచేసేలా 1వ తేదినుంచి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఉద్యోగాల విషయంలో వెనకడుగు వేయకుండా మెగా డిఎస్సీపైన సంతకం చేశారన్నారు. వైసీపీ వెయ్యి రూపాయలుపెన్షన్ ఇచ్చేందుకు నాలుగు సంవత్సరాలు పడితే ఒకేసారి చంద్రబాబునాయుడు వెయ్యి రూపాయలు పెంచి వరాలుకురిపించారన్నారు. ప్రజలు చంద్రబాబుపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిపాలన సాగుతుందని 5కోట్లమంది ప్రజలు చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలనే పట్టుదలతో ఉండి వారు పరిపాలన చేసేలా ప్రజలుఆశీర్వదించారన్నారు.

## నిరుపేదలకు బియ్యం వితరణ



బద్వేలు అర్బన్, జూన్ 13 (ప్రభాతవార్త): చిన్న వయసులోనే అకాల మరణం చెందిన ఇస్మాయిల్ జ్ఞాపకార్థం పురస్కరించుకునివారి తల్లి హాజీరా బ్యూటి పార్లర్ వారి సహకారంతో పలు సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. షేక్ ఇస్మాయిల్‌మృతి చెంది నాలుగు నెలలు పూర్తి అయిన సందర్భంగా వారి మృతి జీర్ణించుకోలేక అతని జ్ఞాపకార్థం పురస్కరించుకుని అతని పవిత్రాత్మకు శాంతి కలగాలని గురువారం హాజీరా చేతుల మీదుగా పలువురికి బియ్యం బస్తాలను అందజేశారు.తమ కుమారుడు అకాల మరణం తమ కుటుంబానికి ఎంతో తీరని లోటని మృతిచెంది నాలుగు నెలలు అయినప్పటికీనేటికి వారు తన మదిలో మెదులుతున్నారని ఆయన పేరుపై పలు సేవా కార్యక్రమాలు చేపట్టే విధంగా కృషి చేస్తామన్నారు.అనంతరం బియ్యం పొందిన నిరుపేదలు ఇస్మాయిల్ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## వైయస్సార్ జిల్లాలో కడపను పునరుద్ధరించాలి



ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 13, ప్రభాతవార్త:

వైయస్సార్ జిల్లాలో కడపను చేర్చి పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేష్ రాష్ట్ర విభజన హామీల ప్రత్యేక హోదా సాధన సమితిఅధ్యక్షుడు పాతకోట శ్రీనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2022వ సంవత్సరంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాల పునర్ వ్యవస్థీకరణలోభాగంగా "వైయస్సార్ కడప" జిల్లా పేరు మార్చిందని జిల్లా పేరులో కడప అనే పదాన్ని తొలగించి, వైఎస్ఆర్ జిల్లాగా మార్చిందని, ఈ నిర్ణయం కడప జిల్లా ప్రజలను తీవ్రంగాబాధ పెట్టిందని కడప అనే పదానికి వేల సంవత్సరాల ఘనమైన చరిత్ర ఉందన్నారు. పూర్వం ఈ ప్రాంతాన్ని దేవుని కడప అని పిలిచేవారని ఎందుకంటే ఈ ప్రాంతంతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికి తొలి ప్రవేశ ద్వారా అని, కాల క్రమేనా దేవుని గడప, దేవిని కడపగా మారిందన్నారు. తిరుపతి, తిరుమల పదాలకు ఎంతటి పవిత్రత,విశిష్టత ఉందో అంతే పవిత్రత కడప అనే పదానికి ఉందని ఈ ప్రాంతం యొక్క అస్తిత్వం కడప అనే పేరుతో ముడిబడి ఉందని కడప అనే పేరు మీద సర్వ హక్కులు

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికి మాత్రమే ఉన్నాయని, వేల సంవత్సరాల ఘనమైన చరిత్రను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని కావున ముఖ్యమంత్రి దయచేసికడప జిల్లా పేరులో కడప అనే పదాన్ని పునరుద్ధరించి, జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మార్చవలసిందిగా మనవి చేసుకుంటున్నామన్నారు.

# క్షయ వ్యాధిని నిర్మూలించాలి

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 13, ప్రభాతవార్త: పట్టణంలోని వైఎంఆర్ కాలనీ కేసీ పుల్లయ్య అపార్ట్‌మెంట్ నందు గురువారం వయె ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిబి నోడల్ ఆఫీసర్ డాక్టస్ సుజన మరియు జిల్లా టిబి అధికారులు డాక్టర్ సుజనా మరియు జిల్లా టిబి వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. డాక్టర్ సృజన టీకా వేసే రూట్‌లను పరిశీలించి టీకాను ఎవరికి వేయాలని, ఎవరికి వేయకూడదని వారి టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. ఆశా వర్కర్లు అర్హులందరికి అవగాహణ కల్పించి టీకాలను పిలిపించి టార్గెట్ పూర్తి చేయాల తగు సూచనలు ఇచ్చి 53మందికి టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివప్రసాద్ రెడ్డి, దినేష్ బాబు, వైజర్ రాజారత్నం, హెల్త్ విజిటర్ సిద్ధారెడ్డి, ప్రసాద్, మున్నా, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



## ప్రైవేటు పాఠశాలలు గుర్తింపు కోసం దరఖాస్తులు చేసుకోవాలి

వేంపల్లె, జూన్ 13, ప్రభాతవార్త ః వేంపల్లె మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు గుర్తింపు కోసం దరఖాస్తులు చేసుకోవాలని విద్యాశాఖ అధికారి తెలిపారు. ఆడిషన్ సెక్షన్స ఉన్న స్కూళ్లు, ప్రీ ప్రైమరీ స్కూళ్లు గుర్తింపు కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

## టీచింగ్, రీసెర్చ్‌లో పురోగతి సాధించాలి



వేంపల్లె, జూన్ 13, ప్రభాతవార్త ః అధ్యాపకులు టీచింగ్, రీసెర్చ్‌లలో మరింత పురోగతి సాధించేలా మెళకువలు నేర్చుకోవాలని కెనడాలోని అంటారియోటెక్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ బి.వి.రెడ్డి అన్నారు. వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీలో గురువారం ప్రొఫెసర్ బి.వి.రెడ్డితో ఇంటరాక్టివ్ సెషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వాలిటీ రీసెర్చ్ పేపర్లు రాసి వివిధ ప్రఖ్యాత జర్నల్స్‌లో ప్రచురితం అయ్యేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటి పరిస్థితుల్లో గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను తగ్గించేందుకు బయోమాస్, సోలార్ ఎనర్జీ, బొగ్గును ఉపయోగించి హైబ్రిడ్ పవర్ జెనరేషన్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్.కె.వ్యాలీ డైరెక్టరు ఎవిఎస్ఎస్ కుమారస్వామి గుప్తా, అకడమిక్ డీన్ రత్నకుమారి, ఏవో రవికుమార్, సీవోఈ రమేష్, ప్రొఫెసర్ కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పత్తిగుంటవారిపల్లె సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు అంతరాయం

చిట్వేలి, జూన్ 13, ప్రభాతవార్త: మరమ్మతులు, విద్యుత్తు వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లు తొలగింపు కారణంగా పత్తిగుంటవారిపల్లె 33/11 కేవీ పరిధిలోని పోలోపల్లి, గరుగుపల్లి, మాలేమార్పురం, పత్తిగుంటవారిపల్లి సంబంధిత గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల ఏఈ జీవీ చలపతి పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు, రైతులు, అధికారులకు, సిబ్బందికి సహకరించాలన్నారు.

## నేడు చిట్వేలిలో మంచినీటి సరఫరాలో అంతరాయం - ఉమామహేశ్వర్‌రెడ్డి

చిట్వేలి, జూన్ 13, ప్రభాతవార్త: చిట్వేలి గ్రామ ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద తాగునీరు ప్రవహించే సిమెంటు పైపులైను లీకేజీ అవుతున్నందున శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 3 వరకు తాగునీటి సరఫరా ఉండదని గ్రామ ఉప సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కావునా ముందస్తుగా కావాల్సిన నీటిని గురువారం రోజునే నిల్వ చేసుకోవాలని ఆయన తెలిపారు. విషయాన్ని గమనించి ప్రజలు అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఉమామహేశ్వర్‌రెడ్డి సూచించారు.

## జమ్మూ కాశ్మీర్‌లో యాత్రకు వెళ్లిన భక్తులపై ఉగ్రవాదుల దాడి అమానుషం



ప్రొద్దుటూరు, జూన్ 13, ప్రభాతవార్త: విశ్వహిందూ పరిషత్, వివేకానంద సేవా సమితి మరియు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం జమ్మూ కాశ్మీర్‌లో జూన్ 9వతేది జమ్మూ కాశ్మీర్‌లో వైష్ణవి దేవి దేవాలయం యాత్రకు వెళ్లిన భక్తులపై చేసిన ఉగ్రవాదులు దాడిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూఈ దాడిలో దాదాపుగా పది మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు భవిష్యత్తులో ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా తగినచర్యలు తీసుకొని ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున రావు, చిత్రాలనాగార్జున, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు నాగమణి రెడ్డి, బిజెపి టౌన్ అధ్యక్షుడు వంకధార నరేంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గోశాల అధ్యక్షుడుబిజెపి ఉపాధ్యక్షుడు శివ నాగిరెడ్డి, హరికృష్ణ, రాఘవేంద్రారెడ్డి, చిన్న, శ్రీరామ సేవాసమితి నాయకుడు దశమందం బాబు మరియు బిజెపి నాయకులు మరియు విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు - నలుగురికి తీవ్ర గాయాలు

### - ముగ్గురు పరిస్థితి విషమం




చిన్నమండెం, జూన్ 13, ప్రభాత వార్త :

మండలంలోని కేశాపురం గ్రామం దేవలంపేట వద్ద రాయచోటి - మదనపల్లె ప్రధాన రహదారిలో గురువారం కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిలో ఒకరికి స్వల్ప గాయాలు కాగా ముగ్గరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ముగ్గరిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారుల సూచనల మేరకు తిరుపతి రిమ్స్‌కు తరలించారు. గాయపడిన వారు గుర్రంకొండ మండలం చింతమాకులపల్లెకు చెందిన తరుణ్‌కుమార్, ఇద్దరు పిల్లలు, ఒక మహిళ వున్నారు. వారు రాయచోటి వైపు వెళ్తుండగా బెంగుళూరు వెళ్తున్న ఏపి22ఏపి 6786 నంబరు గల కారు ఢీకొంది. ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

వేంపల్లె, జూన్ 13, ప్రభాతవార్త ః వేంపల్లెలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమలు చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. గురువారం ఎంఈవో2 స్టాలిన్‌ను ఆయన కలిసి వినతిపత్రం అందించారు. విద్యాహక్కు చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో 25శాతం సీట్లు పేద, బడుగు, బలహీన వర్గాలకు అందుతాయన్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల నుండి తీసుకునే ఫీజుల వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, ఇతరత్రా సామాగ్రి కొనాలని చెబుతూ అధిక ధరలు వసూలు చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, మునగాల ప్రసాద్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్‌కుమార్, నామాచరణ్, రాజుల పవన్‌కుమార్, నిఖిల్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తొండూరు ఉన్నత పాఠశాలలో మెరుగైన విద్యాబోధన



తొండూరు, జూన్ 13, ప్రభాతవార్త ః తొండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు కె.వి.సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం తొండూరులో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. తమ పాఠశాలలో గత ఏడాది 50మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణత సాధించి మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. 13మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. అలాగే జాతీయస్థాయి ఉపకార వేతనాలకు ఏడు మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఆలోచించి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించకుండా తమ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, ఇతరత్రా ఉచితంగానే ఇస్తారని చెప్పారు.

## మంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసిన జనసేన నాయకులు



మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త :
రాష్ట్ర మంత్రి, ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్‌ను మదనపల్లె నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, దారం అనితలు కలసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో కలసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఉమ్మడి ప్రభుత్వం వల్ల రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు మంజూరు అవుతాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కూడా సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన బిజెపి నాయకులు



మదనపల్లె, జూన్ 13 ప్రభాతవార్త :
రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను భారతీయ జనతాపార్టీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ కలిశారు. గురువారం విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం నందు మంత్రిని కలసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఉండడం వల్ల ప్రజాసమస్యలు ఎప్పటి కప్పుడు పరిష్కారం అవుతాయన్నారు. మంత్రి సత్యకుమార్ ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చాలి



వేంపల్లె, జూన్ 13, ప్రభాతవార్త : జిల్లా పేరును వైఎస్ఆర్ జిల్లా నుండి వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చాలని రాష్ట్ర మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి ప్రభుత్వానికి సూచించారు. గురువారం వేంపల్లెలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. క్రీస్తు శకం 1808లో కడప జిల్లా ఏర్పాటైందన్నారు. కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామి తొలిగడప దేవుని కడప అన్నారు. అందుకే జిల్లాకు దేవునికడప అని పేరు పెట్టారన్నారు. వైఎస్ఆర్ మరణం తరువాత వైఎస్ఆర్ జిల్లాగా పేరు మార్చారన్నారు. అప్పట్లో తనతో పాటు ప్రజలు కూడా వైఎస్ఆర్ కడప జిల్లా అని పేరు మార్చాలని సూచించారన్నారు. కానీ ఆ ప్రయత్నం సఫలీకృతం కాలేదన్నారు. ఇప్పుడైనా ప్రభుత్వం అన్నికోణాల్లో ఆలోచించి జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చాలని తులసిరెడ్డి సూచించారు.

## యోగివేమన ఇంజనీరింగ్ కాలేజీకి అదనపు సీట్లు మంజూరు

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 13, ప్రభాతవార్త: స్థానిక వైయస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల(యోగివేమన యూనివర్సిటి), ప్రొద్దుటూరులో ఉన్న కోర్ బ్రాంచ్‌లకు అదనంగాప్రతి విభాగానికి 30సీట్ల చొప్పున మొత్తం 130 అదనపు సీట్లకు ఏఐసిటీఐ అనుమతి లభించిందని కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు.మే 20వ తేదిన ఏఐసిటిఐ కమిటీవారు వర్చువల్ పద్ధతిలో కళాశాలను తనిఖీ చేసి అన్ని మౌళిక వసతులు అనగా ప్యాకల్టీ, భోధనేతర సిబ్బంది, ప్రయోగశాలలు, గ్రంధాలయము,విధ్యార్ధుల ఉద్యోగ కల్పన మరియు విధ్యార్ధుల ఉత్తీర్ణత శాతము, కళాశాల భవనాలు, కళాశాల ప్రాంగణము మొదలయినవి ఏఐసిటిఇ నిబంధనలకు లోబడి ఉన్నాయనివారు కళాశాలకు 2024-25 సంవత్సరం నుండి అదనపు సీట్లు మంజూరు చేయడం జరిగినది. ఈ అదనపు సీట్లు రాబోయే విద్యా సంవత్సరం 2024-25 సంవత్సరంనుండి కళాశాలలో చేరుటకు అవకాశం ఉందని అన్నారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య నాగరాజు, డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ ఆచార్య కేవి రమణయ్య, ఉన్నతాధికారులు,కళాశాల అధ్యాపకులు మరియు బోధన భోదనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## విద్యా రంగంలో సీఎం తనదైన ముద్ర వేయాలి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 13, ప్రభాతవార్త: అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరిన్ని సంస్కరణలతో

విద్యారంగంలో తనదైన ముద్ర వేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మన రాష్ట్రంలో 30వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నట్లు గతంలో పార్లమెంట్‌లో కూడా చెప్పారని, అయితే ప్రస్తుతం 16వేల ఖాళీలు మాత్రమే డీఎస్సీలో ఉన్నాయని, క్షేత్రస్థాయిలోపూర్తి నివేదిక తీసుకొని అన్ని ఖాళీలను భర్తి చేస్తే నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117 జీవో కారణంగా విద్యా వ్యవస్థ గాడితప్పిందని, ఈ జీవో వల్ల ఉపాధ్యాయ పోస్టులు గల్లంతవ్వడంతో పాటు, సరైన నిష్పత్తిలో సబ్జెక్టు ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విధ్యార్థులు కూడ తీవ్రంగా నష్టపోయారన్నారు.తెలుగు మాధ్యమాన్ని తొలగించడం వల్ల కూడ ఎన్నో ఉపాధ్యాయ పోస్టులు పోయాయని, తెలుగు మాధ్యమంలో చదవాలనే కోరిక ఉన్న విధ్యార్థులకు ఈ అవకాశం లేకుండాపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబు నాయుడు గారు గతంలో తెచ్చిన సంస్కరణల వల్ల విద్యారంగం అభివృద్ధి చెందిందని ఇప్పుడు కూడ తొలి అడుగు నుంచేవిధ్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయుక్తకరమైన విధానాలు తెచ్చి ఉపాధ్యాయుల్లో తనకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

## క్షయ వ్యాధి నివారణ టీకాలు



దువ్వూరు, జూన్ 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ల ఆధ్వర్యంలో షుగర్ హైపరటెన్షన్ మరియు 18 నుంచి 80

సంవత్సరాల వయస్సు వారికి క్షయ వ్యాధి నిర్మూళన టీకాలు వేశారు. గురువారం మండల పరిధిలోని చిన్న సింగణపల్లె గ్రామములో కూడ టీకాలు వేసే క్యాంపును నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ రోషిణి, పీహెచ్ఎన్ శాంతకుమారి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చందన, ఏఎన్ఎం తులసీకుమారి, హెల్త్ అసిస్టెంట్ వెంకటరెడ్డి 70మంది ప్రజలకి

టీకాలు వేసి క్యాంపును విజయవంతం చేశారు.

# వైభవంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం

### : హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు: విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు



బద్వేలు అర్బన్, జూన్ 13 (ప్రభాతవార్త): పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయందశమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఆలయ పూజారి రమేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామునుంచే స్వామి వారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్నివేద పండితుల మంత్రోచ్చారణ మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో పలువురు భక్తులుస్వామివారి కళ్యాణాన్ని తిలకించి తమభక్తిని చాటుకున్నారు.అలాగే సాయంకాలం హనుమంత వాహనంపైన స్వామివారుపలువురు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో బక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో శివయ్యలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.అనంతరం ప్రత్యేక హోమాలనునిర్వహించారు. హోమాలలో పలువురు కమిటి సభ్యులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ శ్రీధర్, నారాయణరెడ్డి, కేశవరెడ్డితోపాటు కొండారెడ్డి, ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్య, కొండయ్యతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.







## ప్రజా సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలి

చిట్వేలి, జూన్ 13, ప్రభాతవార్త: అధికారులు ప్రజల సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని మండల ఎంపీపీ చంద్ర కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎంపీపీ సభాభవనంలో ఎంపీపీ చంద్ర అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధిని అజెండా ప్రకారం వివరించారు. అనాథ పిల్లలను గుర్తిస్తే ఉచిత విద్యా, వసతి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి అన్నారు. ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో మండల పరిధిలోని రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజలు సహకారం ఎనలేనిది అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం నేరమని, తల్లిదండ్రులు శిక్షార్హులని హెచ్చరించారు. వాహనదారులు ప్రమాద నివారణకు ముందు, వెనుకల రేడియం స్టిక్కర్‌ను



అతికించాలని కోరారు. చిట్వేలి కోడూరు రహదారి పనులు జరుగుతున్నందున వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్వీ మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీడీవో ఎ.వెంకట రంగారావు, అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అంతులేని నిర్లక్ష్యం చెప్పాపెట్టకుండా సెలవుపై వెళ్లిన ఆయా

ఖాజీపేట, జూన్ 13, ప్రభాతవార్త: ఖాజీపేట మండలంలోని అంగన్వాడి సెంటర్లలో అంతులేని నిర్లక్ష్యం కనిపిస్తోంది. కొత్తపేట సెక్టార్ పరిధిలోని పాటిమీదపల్లె అంగన్వాడిసెంటర్‌లో పనిచేసే జయలక్ష్మి చెప్పాపెట్టకుండా సెలవుపై వెల్లడంతో అక్కడి పిల్లలు ఒంటరై పోయారు. వివరాల్లోకి వెలితే..మండల పరిధిలోని పాటిమీదపల్లె అంగన్వాడిసెంటర్లఓ టీచరుగా పద్మావతి, ఆయాగా జయలక్ష్మిలు పనిచేస్తున్నారు. అంగన్వాడి సెంటరుకు సంబంధించి బాడుగ విశయమై మాట్లాడేందుకు టీచరు పద్మావతి గురువారంమైదుకూరులోని ఐసీడీఎస్ కార్యాలయానికి వెళుతూ పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోమని ఆయా జయలక్ష్మికి సూచించింది. టీచరు ఆదేశాల మేరకు ఉదయాన్నే పిల్లల్ని అంగన్వాడి

సెంటరుకు తీసుకొచ్చిన ఆయా, ఆ తర్వాత పిల్లల్ని ఒంటరిగా వదిలేసి వెల్లింది. అంగన్వాడి సెంటర్‌లో పిల్లలూ అటూ ఇటూ తిరగడాన్ని గమనించిన గ్రామస్థులు సెంటర్‌కువెల్లి చూడగా అక్కడ ఆయా కనిపించలేదు. దీనిపై గ్రామస్థులు భయాందోళనకు గురై ఐసీడీఎస్ అధికారులకు ఫోన్ చేసి విశయం చేరవేశారు. దీంతో అప్రమత్తమైన అధికారులుఆయా సెలవు పెట్టి వెల్లడంపై ఆరా తీశారు. పిల్లల బాగోగులు చూడాల్సిన ఆయా అలా చెప్పాపెట్టకుండా వెల్లడంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలల పట్లశ్రద్ధ కనబరచకపోగా ఇలా వారిని ఇష్టానురీతిన వదిలివెల్లడంపై మండిపడ్డారు. ఆయా వ్యవహారిక తీరుపై అధికారులు విచారణ చేపట్టి ఆమెను ఉద్యోగం నుంచి తొలగించాలనివారు డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌ను వివరణ కోరగా అంగన్వాడి టీచర్ పద్మావతి, ఆయా జయలక్ష్మిలకు మెమొ ఇచ్చినట్లు తెలిపారు.

## అమ్మవారికి ఒడిబియ్యం సమర్పిస్తున్న కనమర్లపూటి సువర్ణ, వసంత కుటుంబ సభ్యులు

### ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు



బద్వేలు అర్బన్, జూన్ 13 ( ప్రభాతవార్త): పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో గురువారంఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వాసవిమాత అమ మ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలుదేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, మాజీ ఉపాధ్యక్షులు గంగిశెట్టి ధనలక్ష్మిల ఆధ్వర్యంలో వాసవిమాతఅమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక ఉభయ దాతలుగా కనమర్లపూటి లక్షుమ్మయ్య, సతీమణిసువర్ణ, అరుణ, యాదాళ్ల రామసుబ్బయ్య, సతీమణి రత్నమ్మ, మెంటా వెంకటనాగేశ్వరరావు, సతీమణి లక్ష్మినారాయణమ్మమెంటా సత్యనారాయణ కూతురు జయలక్ష్మి, పెసల సతీష్‌కుమార్ సతీమణి రాజేశ్వరి కుటుంబ సభ్యుల సహకారంతోవాసవిమాత అమ్మవారికి ఒడిబియ్యం కార ్యక్రమం నిర్వహించారు.అనంతరం పలువురు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలుఅందించారు.ఈ కార్యక్రమంలో జూటూరు పద్మ, పబ్బుతి శ్రీదేవి, కనమర్లపూటి వసంత, పేర్ల కళ్యాణి, కనమర్లపూటికళ్యాని, చలపాటి క్రిష్ణకుమారి , మెంటా సహస్ర, చంద్రిక,పలువురు మహిళలు వాసవిమాతను దర్శించుకుని

అమ్మవారికి కాయ, కర్పూరం సమర్పించుకున్నారు.

## పెరటి తోటలో పెంపకం--ఆరోగ్యానికి రక్ష

### షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక-పోషకాహార తోటల పెంపకం.



మైదుకూరు రూరల్,జూన్ 13,ప్రభాతవార్త:
కడప జిల్లా మైదుకూరు మండలంలోని ఆదిరెడ్డి పల్లె పంచాయతీలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం ఒనిపెంట శాస్త్రవేత్తలు రేకులకుంట్ల గ్రామం బి.మఠం మండలం ను సందర్శించారు.గ్రామంలోని షెడ్యూల్ కులాలకు చెందిన పలువురు రైతులు,రైతు మహిళల వారు ఎస్సీ-ఎస్పీ క్రింద పెరటి తోటల పెంపకానికి కావలసిన కూరగాయల కిటీలను అందించారు.అనంతరం కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ మరియు అధినేత డాక్టర్ ఎమ్.బాలకృష్ణ మాట్లాడుతూ పెరటి తోటలు పెంపకం ప్రాముఖ్యత గురించి వివరించారు.డాక్టర్ బి ఎస్ కాంతి,శ్రీ,శాస్త్రవేత్త,గృహ విజ్ఞానం కార్యక్రమం నిర్వహణకు నేతృత్వం వహించారు.రైతులకు పెరటి తోటల వల్ల లాభాలు-పెరటి తోటల పెంపకంలో మెలుకువలు అనే అంశంపై రైతులకు ఆమె శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం డాక్టర్ ఎన్.శ్రీ విద్యా రాణి పెరటి తోటల పెంపకంలో వచ్చే చీడపీడల గురించి.వాటి నివారణ గురించి వివరించారు.అలాగే కూరగాయల పంటలో విత్తన శుద్ధి విధానాలు అనే అంశంపై విక్షణ కార్యక్రమం లె కే.మనియ్య ఛైర్మన్,వ్యవసాయ సమాఖ్య,బద్వేల్,జోత్స్న,సర్పంచ్,ప్రభుదాస్ తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.గ్రామంలోని 95 మంది లబ్దిదారులను ఎంపిక చేసి వారందరికీ సీడ్ కిడ్స్ అందించడం జరిగింది.

# క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు అర్లీ డిజాక్షన్ మీద ట్రైనింగ్స్

సబ్ డివిజనల్ ట్రైనింగ్స్ ఆన్ క్యాన్సర్ స్క్రీనింగ్ అండ్ అర్లీ డిటెక్షన్ కమిషనర్ ఆదేశాల ప్రకారము రాష్ట్రంలో ఈరోజు (గురువారం) నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు అర్లీ డిజాక్షన్ మీద ట్రైనింగ్స్ జరుగుతున్నవి. కడప జిల్లాలో మూడు బ్యాచ్‌లుగా 1. రిమ్స్ కడప నందు, 2. డిస్ట్రిక్ట్ హాస్పిటల్ ప్రొద్దటూరు నందు మరియు 3. జనరల్ హాస్పిటల్ పులివెందుల నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, ఎమ్.ఎల్.హెచ్. పి మరియు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలకు ట్రైనింగు జరుగుతున్నది. ఈ ట్రైనింగ్ నందు క్యాన్సర్ స్క్రీనింగ్ 30 సంవత్సరాలు పైబడిన ఆడవారికి, ఏఎన్ఎం, ద్వారా నోటి






క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ మరియు మగవారికి నోటి క్యాన్సర్ మీద స్క్రీనింగ్ చేయబడును. క్యాన్సర్ పై ప్రజలకి అవగాహన కల్పించెదరు.

ఈరోజు జిజిహెచ్ రిమ్స్ కడప నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సౌజన్య స్టేట్ నోడల్ ఆఫీసర్ ఎన్.సి.డి గారు పర్యవేక్షించారు మరియు డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ % డాక్టర్ సుర్వేశ్వర్ రెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పెటల్ సూపరిండెండెంట్, జిజిహెచ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ, డాక్టర్. గోపికృష్ణ మరియు డాక్టర్ రమేష్ %=దీూఖ% మరియు ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ పాల్గొన్నారు.